

స్కూల్ స్వీపర్ల సమస్య పరిష్కరించాలి

మహబూబ్ నగర్ :స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని స్కూల్ స్వీపర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సమస్యకు పరిష్కారం చూపడంలో ఈ ప్రభుత్వానికి సిద్ధం లేదని నిరసిస్తూ ధర్నాచౌక్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జి ఘటన,రాష్ట్రరైతు రాజ్యం పార్టీ అధ్యక్షులు ఎంబి బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లా స్కూల్ స్వీపర్లు చేస్తుంటే పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. మరికొందరికి 4 వేల రూపాయలతో కుటుంబం ఎలా గడుస్తుందన్నారు. భారతదేశంలో 1623 జీతం 4000 జీతం ఎక్కడ లేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షులు ఎస్ చంద్రాయుడు భూత్పూర్ మండల అధ్యక్షులు వెంకటయ్య ,గండేడ్ మండల అధ్యక్షులు భీమయ్య ,అధ్యక్షులు వెంకటేష్ ,నర్సింలు ,రత్నమ్మ,లక్ష్మమ్మ అంజమ్మ ,ఆంజనేయులు గౌడ్ ,యాదయ్య ,భరత్ ,రామస్వామి ,నారాయణ, శేఖర్, ముత్యాలు రాంచందర్, శ్రీరాములు, వెంకటయ్య, కుషీద్, అలీ ,తదితరులు పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



మహబూబ్‌నగర్
1
శుక్రవారం 4 ఆగస్టు 2023

చిలకలూరిపల్లి సర్పంచ్ సస్పెండ్

వనపర్తి : పెద్దమందడి మండలం చిలకటోనీపల్లి గ్రామ సర్పంచ్ ముమ్మల్ల పద్మను పంచాయతీ రాజ్ యాక్టు - 2018 అనుసరించి జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ నేడొక ప్రకటనలో తెలిపారు. నిధుల దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న సర్పంచ్ కు కలెక్టర్ ద్వారా ఇదివరకే సంజాయిషీ నోటీసులు జారి చేయగా సరైన సంజాయిషీ ఇవ్వలేక పోయారని అయన తెలిపారు. ప్రాథమిక విచారణ, వ్యక్తిగత సంజాయిషీ పూర్తి అయ్యాక సంజాయిషీ సంతృప్తికరంగా లేకపోవడం తో నిధుల దుర్వినియోగం, విధులు పట్ల అశ్రద్ధ కారణంగా పంచాయతీరాజ్ యాక్టు 2018 అనుసరించి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సర్పంచును సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

అరకొర వేతనాలతో అవస్థలు

- పాఠశాలల పార్ట్ టైం స్వీపర్ల జీవితాలు దయనీయం
- కనీస వేతనాల కోసం పలుచోట్ల ఆందోళనలు

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

భవిష్యత్‌లో ఎప్పటికైనా తమను పర్మినెంట్ చేస్తారనే ఆశతో ప్రభుత్వ పాఠశాలల్లో సంవత్సరాలుగా వెట్టిచాకిరీ చేస్తున్నారు పార్ట్‌టైం స్వీపర్లు. కానీ ఇచ్చే కొద్ది మొత్తం వేతనం కూడా నెలల తరబడి వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 1982నుంచి నామమాత్రపు పారితోషికం మీద స్వీపర్ల వ్యవస్థ కొనసాగుతోంది. అప్పట్లో నెలకు రూ.12 వేతనం ఇచ్చేవారు. దశలవారీగా పోరాడటంతో వారిలో కొంత మందికి రూ.1623, మరికొంత మందికి నెలకు రూ.4000 వేతనం వస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 5000 మంది స్వీపర్లుగా పని చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్



జిల్లాలో 450 మందికిగాను సర్వీసులోనే చనిపోయిన వారు, వివిధ కారణాలతో ఆగినవారు పోను.. ఇప్పుడు 300 మంది విధుల్లో ఉన్నారు. తరగతి గదులను ఊడ్చి, ఆవరణలో చెత్తను తొలగించి అంతా శుభ్రం చేస్తారు. పాఠశాలలో అందుబాటులో ఉండి.. తాగునీటిని తీసుకొచ్చి ఉంచడంతోపాటు ఇతర పనులు చేస్తున్నారు. ఏదో ఒకరోజు తమను పర్మినెంట్ చేస్తారని, జీతాలు పెంచుతారన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ, రోజువారీ కూలికి వెళ్లితే వచ్చే మొత్తం కూడా గిట్టుబాటు కావడం లేదు. 8 నెలలుగా వేతనాల చెల్లింపు కూడా నిలిచిపోవడంతో ఇంకా కష్టాలు చుట్టు ముట్టాయి. తాము కూడా పోరుబాట పడతామని, సమస్యల పరిష్కారానికి ఆందోళన చేస్తామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిరాహార దీక్షలు చేశారు.



"మా అమ్మ లక్ష్మమ్మ 20 ఏండ్లు స్వీపర్‌గా పనిచేసి విధుల్లో ఉండగానే చనిపోయింది. నేను 32 ఏండ్లుగా ప్రభుత్వ పాఠశాలలో స్వీపరుగా విధులు నిర్వహిస్తున్నాను. నెలకు రూ.75 రూపాయలతో ఉద్యోగం ప్రారంభించాను. ఇప్పుడు నాలుగు వేలకు చేరింది. పొద్దస్తమానం పనిచేయించుకుంటూ అరకొర వేతనం ఇస్తే ఎలా బతకాలి" అని స్వీపర్ చెన్న రాయుడు ఆవేదనవ్యక్తం చేస్తున్నాడు.

"మా నాన్న 30 సంవత్సరాలు పనిచేసి ఆర్థిక ఇబ్బందులతో చనిపోయాడు. నేను 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాను. వచ్చే అరకొర వేతనంతో వైద్యం చేయించుకోలేని పరిస్థితి. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి మమ్మల్ని ఆదుకోవాలి" అని తాడూరు మండలం గుట్టపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఖాజా మొయినదిన్ వేడుకుంటున్నాడు.

మా బతుకులు దయనీయంగా ఉన్నాయి



మా నాన్న పనిచేశాడు. నేనూ వెట్టి చాకిరీ చేస్తున్నాను. ఇచ్చే వేతనం కుటుంబానికి సరిపోవడం లేదు. మూడు దశాబ్దాలు పనిచేస్తునా పర్మినెంట్ చేయకపోవడం దారుణం. వేతనాలూ పెంచడం లేదు.

ఎండి కాజా మొయినద్దీన్
ప్రాథమిక పాఠశాల పుట్టలపల్లి

ప్రభుత్వం చిన్న చూపు చూస్తోంది



స్వీపర్ల సమస్యలపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. ఏండ్ల తరబడి వెట్టి చాకిరీ చేయించుకుంటోంది. వేతనాలు పెంచి, పర్మినెంట్ చేయాలి. ఇందుకోసం ఇక ప్రత్యక్ష ఆందోళనలు నిర్వహిస్తాం. అందుకు కార్యాచరణ రూపొందిస్తాం.

చెన్న రాయుడు,
స్వీపర్ల సంఘం నాయకులు, మహబూబ్‌నగర్

వేతనాలు లేకుండా విధులు ఎలా..



అతి తక్కువ వేతనాలతో జీవనం ఎలా సాగుతుంది.. కుటుంబాలు గడిచేది ఎట్లా.. స్వీపర్ల పరిస్థితి దయనీయంగా ఉంది. ఇచ్చే జీతం కూడా సరిగ్గా ఇయ్యట్లే. దీంతో అప్పులు చేసి బతుకుతున్నారు. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించు కోవట్లేదు. అందుకే స్వీపర్లు ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధమయ్యారు.

ఎస్ కురుమూర్తి,
సీఐటీయూ జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

అన్నం కోసం విద్యార్థులు ఆందోళన

- ఎస్ఓ నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులు ఆందోళన
- కేజీబీవీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి
- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్
- పట్టించుకోని పాఠశాల సిబ్బంది



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్ అన్నారు. వంట మనుషులు ఇద్దరు సెలవులో ఉండటం వల్ల బుధవారం రాత్రి భోజనం అల్పాహారం ఇవ్వకపోవడంతో విద్యార్థులు రోడ్డెక్కి గురువారం నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ విద్యార్థులకు సరైన భోజనం మెనూ సరిగ్గా పాటించకపోవడం వల్లనే ఆందోళన చేస్తున్నామన్నారు. గుడ్లు, అరటిపండు ఇవ్వడంలేదన్నారు. అదేవిధంగా తరగతి గదిలో ఫ్యాన్లు ,మరుగుదోడ్లు డోర్స్ లేనందువలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎస్ఓ, డీఈఓ కి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. తక్షణమే డిఈఓ స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యార్థుల్లో ఉండే సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ నిరసనలో విద్యార్థి యొక్క తల్లిదండ్రులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. స్పందించిన జిల్లా విద్యాధికారి తమ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అధికార పార్టీ నాయకులవి హత్యా రాజకీయాలు

- పార్టీ మారనందుకే దురాగతాలకు పాల్పడుతున్న నాయకులు
- హంతకులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలి
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అభిలాషరావు

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పెద్దకొత్తపల్లి మండలం దేదినేనిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పొడమొని కాశన్నను కిరాతకంగా హత్య చేసిన దుండగులను అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాషరావు డిమాండ్ చేశారు. పంట పొలం పనుల కోసం వెళ్లిన కాశనను మంగళవారం చంపడం టిఆర్ఎస్ అనైతికతకు నిదర్శనమన్నారు. హత్యా రాజకీయాలతో ఎక్కువ కాలం పాలన చేయలేదని మునుముందు ప్రజాక్షేత్రంలో నిందితులకు శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ హత్యకు ముఖ్య కారకులైన అధికార పార్టీకి చెందిన రమేశ్ రావును ఎంపీటీసీ భర్త మల్లేష్ ను అరెస్టు చేయకపోతే మునుముందు తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.ఇంత జరుగుతున్న పోలీసులు నిందితులను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. హత్యా రాజకీయాలు చేసి అధికారంలోకి వస్తాం అనుకుంటే అంతకంటే అవివేకం మరొకటి ఉండదన్నారు. బాధిత కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం మూడు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

5న గురుకుల టీచర్ల చలో హైదరాబాద్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గురుకుల లో పనిచేస్తున్న టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ఆగస్టు 5వ తేదీన చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ తెలిపారు. గురువారం మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల టీచర్లకు పారిటీ స్కేల్స్ ఇవ్వాలన్నారు. అన్ని సొసైటీలలో ఏకరూప పాలన అమలు చేయాలన్నారు. 2018 కు అనుగుణంగా గ్రీవెన్స్ అన్నింటిని పరిష్కరించాలి, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులపై పనిభారం మానసిక ఒత్తిడి తగ్గించాలనే తదితర డిమాండ్ల పరిష్కారం కోసం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు సృజన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని 6 మేనేజ్మెంట్లలో ఉన్న గురుకుల ఉపాధ్యాయులందరికీ పారిటీ స్కేల్స్ వర్తింపజేయాలన్నారు.అన్ని సొసైటీలలో ఏకరూప పాలన అమలు చేయాలన్నారు. బదిలీలు- పదోన్నతులు కౌన్సిలింగ్ షెడ్యూల్ ఇవ్వాలని, ఉపాధ్యాయులపై పని భారం- మానసిక ఒత్తిడి తగ్గించాలన్నారు. కేర్ టేకర్, డిప్యూటీ వార్డెన్ లను ప్రత్యేకంగా నియమించాలన్నారు. ఆదివారం, పండుగ సెలవుల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వీక్లీ ఆఫ్ ఇవ్వాలన్నారు. అన్ని పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



నవతెలంగాణ- రాజాపూర్

సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని మండల నాయకులు తెలిపారు రాజాపూర్ మండలంలోని ఈద్గాన్ పల్లి గ్రామానికి చెందిన జవాజి శివ కుమార్ అనారోగ్యం ఉన్నారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 56,000/-రూపాయలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కృషితో రావడం వచ్చాయి. అదేవిధంగా రాజపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన జవ్విజి సువర్ణ అనారోగ్యంతో ఉన్నప్పుడు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 62,500 చెక్కును వారి భర్త శ్రీనివాస్ గౌడ్ కి మండల నాయకులు అందజేశామని బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ , మండల నాయకులు ఈద్గాన్ పల్లి ,నాయకులు జవాజీ శివ కుమార్ యాదవ్ ఉన్నారు.

విద్యార్థులకు నులిపురుగుల మాత్రలందజేత

నవ తెలంగాణ- హన్వాడ

మండలంలో అన్ని ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాలయాల్లో గురువారం వైద్య సిబ్బంది విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు వేశారు. విద్యార్థులు ఈ మాత్రలు వేసుకోవడం వల్ల ఆరోగ్యవంతంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. అంగన్వాడీఈ టీచర్లు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్యం షాపుల లక్కీ డిప్పు

- కలెక్టర్ జి.రవినాయక్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్థికంగా వెనుకబడిన కులాలకు చేయూతనివ్వడంలో భాగంగా నిబంధనల ప్రకారం జిల్లాలోని మద్యం షాపులలో ఎస్సీ, ఎస్టీ, గౌడ కులాలకు లక్కీ డీప్ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో పై కులాలకు మద్యం షాపుల కేటాయింపు పై నిర్వహించిన లక్కీ డీప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కమ్యూనిటీలకు కేటాయించిన షాపులతోపాటు, తక్కిన ఓపెన్ షాపులకు ఈనెల 21న సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం లోని



సమావేశ మందిరంలో డ్రా తీయనన్నట్లు తెలిపారు.ఈ నెల 4వ తేదీ నుండి 18 వరకు మద్యం షాపుల కు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. మద్యం షాపుల కేటాయింపు లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో మొత్తం 90 షాపులు ఉండగా, అందులో ఎస్ సి లకు (10), ఎస్టీలకు (3), గౌడ కులస్తులకు (14) షాపులు కేటాయించడం జరిగిందని, తక్కిన అన్ని షాపులను ఓపెన్ లో ఉంచినట్లు అయిన వెల్లడించారు.రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ నుండి ఆమోదం పొందిన వెంటనే అన్ని షాపుల లక్కీ డ్రా గజిట్ ను విడుదల చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ సైదులు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, సాంఘిక సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ పాండు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిని ఇందిర, నారాయణ పేట జిల్లా బీసీ సంక్షేమ అధికారి కృష్ణ మూర్తి తదితరులు హాజరయ్యారు.



కేసీఆర్ చిత్రపటానికి క్షిరాభిషేకం



హన్వాడ : మండల కేంద్రంలో రైతు బందు సమితి మండల అధ్యక్షుడు రాజు యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి శుక్రవారం పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష రూపాయల రుణమాఫీ చేశారన్నారు. దీని వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ ,మాజీ జెడ్పిటిసి నరేందర్, జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి ,ఎంపీపీ బాలరాజ్ ,టిఆర్ఎస్ నాయకులు కొండ బాలయ్య, లక్ష్మయ్య జంబులయ్య,ఉపసర్పంచ్ గంగపురి టిఆర్ఎస్, నాయకులు సత్యం, శంకర్ పలువురు పాల్గొన్నారు.

బాలానగర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాటలను నిలబెట్టుకుని రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేశారని టీఆర్ఎస్ కార్యకర్తలు అన్నారు. గురువారం బాలానగర్ మండల టీఆర్ఎస్ కార్యకర్తలు జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.





ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారని రైతుల పట్ల ప్రేమతో వారి బాధలు తీర్చడానికి 19 వేల కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ బడ్జెట్ కేటాయించి అమలు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు





నవతెలంగాణ జడ్చర్ల

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో 9 వ వార్డ్,నక్కల బండతండాలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ముర్రు పాల ప్రత్యేకత గురించి, మరియు తల్లి పాలు అమృతం తో సమానం అనీ, తల్లి పాలు తాగిన పిల్లలు శారీరకంగా, మానసికంగా,దృఢంగా ఉంటారని తెలిపారు. తల్లి పాల ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగు తుం దన్నారు. గర్భిణీలకు ,బాలింతలకు అవగాహనను కల్పించారు. కాబట్టి పిల్లలకు డబ్బా పాలు అలవాటు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ చైతన్య చౌహన్,అంగన్వాడీ టీచర్లు,అన్నపూర్ణ, రాధిక,బాలమని, శారద, ఆశ వర్కర్ బుజ్జి,మరియు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

బాలానగర్ : ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో ఒకటి నుంచి 8వ తేదీ వరకు తల్లిపాల పారోత్సవాల ప్రోగ్రాం అన్నీ అంగన్వాడి సెంటర్లలో ఉంటుందని ఉడిత్యాల టు.ఎన్‌డిపి డబ్ల్యు సిఎస్‌డిడీ సిబ్బంది తెలిపారు. గురువారం ఉడిత్యాల టు.ఎన్‌డిపి డబ్ల్యు సిఎస్‌డిడి ఆధ్వర్యంలో అంగన్వాడిలో తల్లిపాల పారోత్సవాలను అంగన్వాడీ టీచర్ మంగమ్మ ఏర్పాటు చేశారు.

వరద బాధితులను ఆదుకోవాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- జడ్చర్ల

వర్షాల కారణంగా నిరాశ్రయులైన పేదలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.జగన్ అన్నారు. విరాళాల సేకరణ. గత నెల జూలై 16 నుండి 27 వరకు వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో కురిసిన వర్షాల కారణంగా ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అయ్యారని తెలిపారు.ఊర్లకు ఉర్లే నీట మునిగిపోయాయన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జడ్చర్ల మండల కేంద్రంలో.. నిధి సేకరణ.. కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయి వ్యవసాయ పొలాలు నీట మునిగి సర్వస్వం కోల్పోయిన ప్రజానీకాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు పి నాగరాజు, ఎండి మున్నా, సాయిలు, రేణుక, ఆండాలు, మహేష్ పాల్గొన్నారు.

నగ్నంగా భయోద్విగ్నంగా భయోత్పాతం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

రెండు కాళ్ల జంతువులు
నాలుక్కాళ్ల జంతువుల్ని మరిపించిన దౌష్ట్యం
నాగరిక సమాజం - ఆదిమానవుల మూలాల్ని తలపించిన దైన్యం
దండోరా వేసి దీనుల్ని రాక్షసంగా
హరించిన కిరాతకం
ప్రత్యక్ష సాక్షులైన జాతి జనుల
కళ్లముందే బలాత్కారం
కనికరించని ప్రకృతి కబోదిగా ఘోషించిన వైచిత్రి
వ్యవస్థలన్నీ నిర్వీర్యంగా నిర్ఘాంత పోయిన దీనావస్థ
పాలకుల దీక్షాదక్షతలు పాతాళంలో
మునిగిన దౌర్భాగ్యం నిశ్చేష్టగా నిర్లజ్జగా
అఘోరించిన పాలనాయంత్రాంగం
'సుప్రీం' స్పందన మూధుల్ని కొరడాతో
ఒళ్లంతా దట్టించిన దుస్థితి
ఏ 'మానవాంశ' మానవ కిరాతకాన్ని
తప్పించలేని అమానవీయత
చరిత్ర పుటల్లో నిక్షిప్తం కాజాలని
నికృష్ట దాష్టీకం
ప్రపంచమే ఛీదరించే మరో నవనాగరిక
అకృత్య హేల రక్తా శ్రువులతో విలపిస్తున్న భారతావని
మృగాల దురాగతంలో నేలమట్టమైన
వేనవేల సాంస్కృతిక వారసత్వ వైభవం
ఏ శక్తి ఈ శాపగ్రస్త మానవాళిని
సంరక్షిస్తుందో
సమస్తాన్ని భరిస్తున్న కాలచక్రం
ఏ మహిమతో మానవాళిని సంస్కరించగలదో!
(మణిపూర్ బలాత్కార భీభత్సం నేపథ్యం)

- కే.లక్ష్మణ్ గౌడ్
లుంబిని ,మహబూబ్ నగర్
9704930509



వరద బాధితుల సహాయార్థం సీపీఐ(ఎం) నిధి సేకరణ

నవతెలంగాణ - వనపర్తి



వరద బాధితుల సహాయార్థం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావ నిధి షాప్ షాప్ తిరుగుతూ వసూలు చేశారు. పీపనగండ్లమండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో వసూలు చేశారు. ఈ సహాయ నిధి ఇచ్చిన ప్రతి ఒక్కరికి సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, ఏ . లక్ష్మీ , పార్టీ పట్టణ కార్యదర్శి డి. కురుమ య్య లు ధన్యవాదాలు తెలిపారు. సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి డి కురుమయ్య ,పట్టణ నాయకులు జి మదన్, పరమేశ్వర ఆచారి ,బాలరాజు ,రాబర్ట్, జి .కురుమయ్య, బి .కురుమయ్య సాయి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి ఉన్నారు.

వరి నారు మడిలో జాగ్రత్తలు తీసుకోవాలి



రేవల్లి : వరి నారు మడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని అగ్రికల్చర్ ఆఫీసర్ " అనిల్ కుమార్ తెలిపారు. రేవల్లి మండలంలో రైతు పంటల నివా రణకు రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ వానాకాలం వరి పది నుంచి ఇరవై ఐదు రోజుల నారు మాడి దశలో ఉన్నదన్నారు. ఈ దశలో అక్కడక్కడ నారు కొనలు ఎర్రబడి చనిపోవడం గమనించడం జరిగిందన్నారు. దీనికి కారణం కండం కుళ్ళు తెగులు , ఇది భూమిలో ఉన్నటువంటి (స్కిరోషియ) అనే శిలీంద్రం ద్వారా వ్యాపిస్తుందని.దీనికి తోడు జింక్ లోపం కూడా ఉన్నట్లు గమనించామని చెప్పారు. కొన్ని చోట్ల నారు మడిలో కండం తొలిచే రెక్కల పురుగులు తిరుగుతూ ఆకులపై గుడ్లు పెడతాయి. వాటిని గమనించినప్పుడు రైతులు కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు ఒక కేజీ ఒక ఎకరా నారుమడిలో చల్లుకోవాలి. రైతులు ఏదైనా సలహాలు మరియు సూచనల కొరకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని లేదా వ్యవసాయ అధికారి నీ సంప్రదించగలరని అనిల్ కుమార్ తెలిపారు.

'రైతులందరికీ తక్షణమే రైతుబంధు ఇవ్వాలి'

నవతెలంగాణ-వనపర్తి



రాష్ట్రంలోని రైతులందరికీ తక్షణమే రైతుబంధును అంద జేయాలని, రాష్ట్రంలో రైతులు తీసు కున్న రుణాలను వడ్డీతో సహా కట్టా లని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వరాచారి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతుబంధు ప్రకటించి నేటి వరకు 5 ఎకరాల లోపు రైతులకు మాత్రమే రైతుబంధు డబ్బులు విడుదల చేసిందన్నారు. మిగతా రైతులందరికీ రైతుబంధు తక్షణమే ఇవ్వాలన్నారు. రైతులు పెట్టుబడులకు పెట్టుబడి లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తు దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చి వ్యవసాయం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి రైతులందరికీ రైతుబంధు ఇచ్చి అదేవిధంగా లక్ష రూపాయలు ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి వడ్డీతో సహా రుణమాఫీ చేయాలని, రైతులకు బ్యాంకుల్లో అప్పులు ఇవ్వక రైతులు ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేస్తారని, రైతులు సరైన టైంలో బ్యాంకులో అప్పులు రెన్యువల్ చేయించుకోక అధిక వడ్డీలు కట్టవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి రైతులకు తక్షణమే లక్ష రూపాయలు అస్సలు వడ్డీతో సహా రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని, దశలవారీగా కాకుండా ఏకకాలంలో రుణమాఫీ చేయాలన్నారు. గతంలో రైతులకు సరైన పంటలు పండక, గిట్టుబాటు ధరలు లేక రైతు పరిస్థితి దీనస్థితిలో ఉన్నందున ప్రభుత్వం తక్షణమే రైతులందరికీ రైతుబంధు ఇచ్చి, ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ- వీపనగండ్ల

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు మీసాల మోహన్ అన్నారు. వీపనగండ్లలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సమస్యలు పరిష్కరించాలన్నారు బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు వికలాంగుల దినోత్సవం డిసెంబర్ 3న నిర్వహించే పండుగ సందర్భంగా కెసిఆర్ 9 సంవత్సరం పాలనలో ఒకసారి కూడా ఉత్సవాల్లో పాల్గొనలేదన్నారు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రిలు దినోత్సవం ఉత్సవాల్లో పాల్గొనేవారు అని గుర్తు చేశారు వికలాంగుల సంస్థ నుండి కృత్రిమ అవయవాలు పరికరాలు చేతి కర్రలు ట్రై సైకిల్ వీల్ చైర్స్ జిల్లా కు రావడం లేదన్నారు రాష్ట్రవ్యాప్తంగా 516890 మంది దివ్యాంగులు ఉన్నారని, వారి కుటుంబ పరంగా కలిపితే ఇరవై ఒక్క లక్షల పైగా ఉన్నారని పేర్కొన్నారు ప్రతి సంవత్సరం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా 5 లక్షల రూపాయలు జిల్లాకు కేటాయించాలన్నారు జిల్లా కేంద్రంలో దివ్యాంగుల భవనం నిర్మాణం ప్రభుత్వమే 1500 గజాలతో నిర్మించి ఇవ్వాలన్నారు 2006 దివ్యాంగుల చట్టాన్ని అమలు చేయాలన్నారు తెలంగాణలో సైబర్ ఫుడ్ సెంటర్ కు ఈ ఐ కార్యక్రమం కు ఆరు నెలల నుంచి జీతాలు రావడం లేదన్నారు 100 శాతం ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐదు శాతం రిజర్వేషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దివ్యాంగులు కృషి చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో దివ్యాంగుల మండల ప్రధాన కార్యదర్శి పాండురంగం కోశాధికారి గొల్ల ,సువర్ణమ్మ సహాయ కార్యదర్శి రాజు, సుదర్శన చారి పాల్గొన్నారు.

కార్మిక ఉద్యోగ సంఘాల ధర్నా పోస్టర్ విడుదల

నవతెలంగాణ- ఆత్మకూరు

అమర చింత పట్టణంలో గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధా నాలను నిరసిస్తు ఆగస్టు 9 ,10 తేదీలలో దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలలో చేపట్ట నున్న మహా ధర్నా పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మోష మాట్లాడుతూ. కేంద్రం కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిందని అన్నారు. కనీస వేతనం 26,000 ఇచ్చుటకు అంగీకరించడం లేదని తెలిపారు కావున కేంద్ర విధానాలను నిరసిస్తూ మహా ధర్నా లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్, భాస్కర్, రవీందర్, కుతుబ్, ఎర్రన్న శ్రీను, పెంటన్న ,సౌలు ఇజ్రాయిల్, తదితరులు పాల్గొన్నారు.

అంచనాతో సంబంధం లేకుండా కేంద్రం ఆదుకోవాలి

నవతెలంగాణ- వీపనగండ్ల



సీపీఐ(ఎం) గోపాల్ దీన్నే గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణలో 9 జిల్లాలు వరదల వల్ల నష్టపోయిన కుటుం బాలను ఆదుకోవాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గోపాల్ దీన్నే గ్రామంలో విరాళాలు సేకరణ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి ,మండల కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి, నిరంజన్,నాయకులు వెంకటయ్య, భాస్కర్, అబ్దుల్లా, చంద్రయ్య, రాముడులి తదితరులు ఉన్నారు.

వ్యవసాయానికి వన్నెతెచ్చిన తెలంగాణ ప్రభుత్వం

నవతెలంగాణ -పెద్దమందడి.

కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి వన్నెతెచ్చిందని జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ చేస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో గురువారం పెద్దమందడి మండలం వెల్టూరు రైతు వేదికలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రఘుపతి రెడ్డి. సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు విట్టా శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణు యాదవ్, వెల్టూరు మాజీ ఎంపీటీసీ వెంకటయ్య యాదవ్. గట్ల ఘనపూర్ సర్పంచ్ కోట్ల వెంకటేష్, కొనూర్ శ్రీనివాస్ రెడ్డి. గ్రామ రైతుబంధు కోఆర్డినేటర్ చిన్న రఘువర్ధన్ రెడ్డి. ఉద్యమకారుడు హనుమంతు, భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





నవతెలంగాణ- వనపర్తి

సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు 30 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి స్వాగతం పలికారు. మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శమైన పాలన సీఎం కేసీఆర్ కొనసాగించారన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతితో గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారాయణి అభిప్రాయపడ్డారు. రైతుబంధు, రైతుభీమా, ఉచిత కరంటు, సాగునీళ్లతో వ్యవసాయరంగ స్వరూపం మారిందని సంతోషం వ్యక్తం చేశారు. దివ్యాంగులకు రూ.4016, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఆసరా ఫించన్లతో అండగా నిలిచిందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, దళితబంధు, బీసీ బంధుతో పేదలకు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారన్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందిస్తున్నామన్నారు. మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వవైభవం వచ్చిందన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలోని మరే రాష్ట్రంలోనూ అమలుకావడం లేదన్నారు. పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత తిరుపతయ్య, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు సతీష్ యూత్ అధ్యక్షులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధులకు సన్మానం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఆర్ ఎస్ జిల్లా పార్టీ అధికార ప్రతినిధిని వాకిటి శ్రీధర్ ను గురువారం నాడు వనపర్తి మహిళా సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇటీవల వాకిటి శ్రీధర్ ను భారత రాష్ట్ర సమితి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి గా నియమించారు. ఈ సందర్భంగా వనపర్తి మహిళా సంఘం నేతలు ఆయన స్వగృహంలో ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు సందర్భంగా జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం పేద బడుగు బలహీన వర్గాలకు అందేలా చూడాలని మహిళా సంఘం నేతలకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో సరస్వతి, మంజు, కల్పన ,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిక

- వితంతువులు, ఒంటరి మహిళలకు

ఆసరా ఫించన్లతో అండ అండగా కేసీఆర్ ప్రభుత్వం

నవతెలంగాణ -పెద్దమందడి

పెద్దమందడి మండల పరిధిలోని మోజర్ల గ్రామం యువకులు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు, మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదర్శ పాలన దాదాపు 20 మంది యువకులు తెలంగాణ రాష్ట్ర మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పార్టీలో చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో దేశానికి ఆదర్శంగా పాలన కెసిఆర్ ప్రభుత్వంలో అందించామన్నారు.పల్లె ప్రగతి, పట్టణ ప్రగతితో మారిన గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మార్చామని, రైతుబంధు, రైతుభీమా, ఉచిత కరంటు, సాగునీళ్లతో వ్యవసాయరంగ స్వరూపం మారిపోయి రైతే రాజుగా నిలిచే కాలం వచ్చిందని వారన్నారు.దివ్యాంగులకు రూ.4016, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఆసరా ఫించన్లతో అండ అండగా కేసీఆర్ ప్రభుత్వం నిలిచిందని వారు తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, దళితబంధు, బీసీ బంధుతో పేదలకు ఆర్థిక స్వావలంబన కలగజేస్తూ నిరుపేదలను ఆర్థికవంతులుగా చేస్తున్నామని వారన్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందిస్తూ ఇంటిలోని ఆడవాళ్ళు బయటకు వెళ్లి తాగునీరు తెచ్చుకుని దుస్థితి తొలగించామని వారు అన్నారు. మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వవైభవం తెస్తూ తెలంగాణలో సంవత్సరానికి మూడు పంటలు పండే విధానంకి కృషి చేస్తున్నామని వారు అన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలోని మరే రాష్ట్రంలోనూ అమలుకావడం లేదువారన్నారు.పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాఅన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నడిమింటి శివశంకర్, మోజర్ల సునీత తిరుపతయ్య, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు సతీష్, యూత్ అధ్యక్షులు అరవింద్ తదితరులు, మద్దిగట్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శివారెడ్డి, పార్టీల్లో చేరిన యువకులు తదితరులు పాల్గొన్నారు.

లక్కీ డిప్ ద్వారానే మద్యం దుకాణాల రిజర్వేషన్ల కేటాయింపుల ఎంపిక : కలెక్టర్



వనపర్తి : రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన జీవో ఎంఎస్ 86 ఎక్సైజ్ పాలసీ ప్రకారం మద్యం దుకాణాల రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, గౌడ కులస్తులకు లక్కీ డ్రా ద్వారా కేటాయించినట్లు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. గురువారం జిల్లా కార్యాలయాల సము దాయం కాన్ఫరెన్స్ హాల్లో మద్యం దుకాణాల రిజర్వేషన్ల ప్రక్రియను జిల్లా ఎక్సైజ్ శాఖ, సంక్షేమ శాఖల అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ లక్కీ డిప్ ద్వారా చేపట్టారు. జిల్లాలోని మొత్తం 37 షాపుల్లో రిజర్వేషన్ ద్వారా 10 షాపులు కేటాయించి మిగిలిన 27 షాపులు జనరల్ కేటగిరీలో కేటాయించారు. గౌడ కులస్తులకు 4 షాపు లు, నెంబర్ 003, 006,024,029 నెంబర్లు గల మద్యం దుకాణాలను గౌడ్ ల కులస్తులకు కేటాయించారు. ఎస్సీలకు 5 షాపులు కేటాయించిన షాప్ నెంబర్లు 007,008, 018,026,028 నెంబర్లు గల 5 మద్యం దుకాణాలను షెడ్యూల్డ్ కులాలకు కేటా యించారు. ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్ లో ఒక షాపును షాప్ నెంబర్ 005 ను కేటాయించారు. వనపర్తి జిల్లాలో 37 రిటైల్ మద్యం దుకాణాలకుగాను ఎస్టీలకు 1, ఎస్సీలకు 5, గౌడ కులస్తులకు 4 మద్యం దుకాణాలు కేటాయిం చామ న్నారు. మిగతా 27 మద్యం దుకాణాలను జనరల్ కేటగిరికి ఇవ్వ నున్నట్లు కలెక్టర్ చెప్పారు. మద్యం షాపుల ప్రక్రియ ను పూర్తి పారదర్శకతతో చేపడుతారన్నారు. వ్యాపా రులు మద్యం దుకాణాల కేటాయింపు పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ప్రభు కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నుషీత, ఎక్సైజ్ శాఖ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా చివరి తేదీ ఆగస్టు 5

రేవల్లి : ఉమ్మడి గోపాల్ పెట్, రేవల్లి మండల కేంద్రంలో ఉన్న రైతులు (రైతు బీమా) ఆగస్టు 5 మాత్రమే ఉన్నదని అగ్రికల్చర్ అనిల్ కుమార్ అన్నారు. కాబట్టి దరఖాస్తు చేసుకోని వాళ్ళు ఎవరైనా రైతులు ఉంటే, వెంటనే అప్లై చేసుకోగలరని తెలిపారు. కావలసిన పత్రాలు దరఖాస్తు ఫారం ,పట్ట పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లతో తమ గ్రామాలలో ఉన్న ఏఈఓ లకి ఇవ్వగలరని తెలిపారు.

కార్మిక గర్జన చలో హైదరాబాద్

కొత్తకోట : కార్మిక సమస్యల సాధన కోసం చలో హైదరాబాద్ కార్మిక గర్జనను జయప్రదం చేయుటకు కార్మిక వర్గం దండుదండుగా కదిలి రావాలని ఐఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కొత్తకోట లో సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల తో మాట్లాడారు. కనీస వేతనాలు ఐదు జీవోల గెజిట్ చేయాలి, 68 షెడ్యూల్ జీవోలు పెరిగిన ధరల కనుమూలంగా వేతనాలు సవరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేసి నాలుగు కోడ్ లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘటిత కార్మికులకు కనీస పెన్షన్ బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పశువులకు టీకా కార్యక్రమం.

ఆత్మకూరు : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పశువులకు ఇటీవల పశువులకు సోకుతున్న గాలికుంటు వ్యాధి నివార టీక మరియు లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు గత రెండు రోజుల నుండి ఇవ్వడం జరుగుతుంది. ,మొదటి రోజు బుధవారం రేచింతల గ్రామంలో 198 టీకాలు, గురువారం తూంపల్లి గ్రామంలో 229 పశువులకు టీకాలు వేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ కే శ్రీనివాస్, పశువైద్యాధికారి కే రమేష్, అసిస్టెంట్ వెటర్నరీ అధికారి నిర్మల ,సిబ్బంది ,పశువుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కొత్తకోట : కొత్తకోట మున్సిపల్ పట్టణంలోని 11, 14వ వార్డుల పరిధికి చెందిన కె చంద్రశేఖర్, షబానా బేగం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మున్సిపల్ చైర్ పర్సన్ సుకేషిని విశ్వేశ్వర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, కురుమూర్తి స్వామి డైరెక్టర్ శంకర్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బి వికాస్, పట్టణ సంయుక్త కార్యదర్శి బి మహేష్, పట్టణ యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్, 11వ వార్డు అధ్యక్షులు సిమెంట్ రాజు, ఉపాధ్యక్షులు మహిమదు, యువ నాయకులు వినోద్, షకీల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ ఎమ్మెల్యేకు అభినందనలు

వీపనగండ్ల : వీపనగండ్ల మండల రైతుబంధు అధ్యక్షులుగా వీపనగండ్ల గ్రామానికి చెందిన ముంత మల్లయ్య ను ఎన్నుకోకున్నారు. దీంతో ముంత, మల్లయ్య కొల్లాపూర్‌లోని క్యాంప్ ఆఫీసులో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పూలమాల శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ దిన్నె సర్పంచ్ విజయకుమార్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా, నాయకులు కర్ణాకర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, బాలకృష్ణ ,శివ, తదితరులు పాల్గొన్నారు

నిరుద్యోగ భృతి ఇవ్వలేదు

- వనపర్తిలో గాంధీచౌక్ నుండి ప్రారంభమైన హాత్ సె హత్య జోడో పాదయాత్ర
- ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే జిల్లెల చిన్నారెడ్డి

నవ తెలంగాణ- వనపర్తి రూరల్

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ అన్నారు. వనపర్తిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తిలో గాంధీచౌక్ నుంచి హాత్ సే హాత్ జోడో పాదయాత్ర గాంధీ చౌక్ వరకు పాదయాత్ర చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. టీఆర్ఎస్ నాయకులు అది చేశాను ఇది చేశామని ప్రగల్భలు చెప్పుకుంటున్నారని, వారి చెప్పేదాంట్లో ఏది సరిగా లేదని వారన్నారు కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ఈ తొమ్మిది సంవత్సరాలలో ఆ పార్టీ చేసింది ఏమీ లేదని, ఇకనైనా గమనించి ప్రజలు వారికి మద్దతు ఇవ్వవద్దని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు 85శాతం ప్రాజెక్టులు పూర్తి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు మైనార్టీ జిల్లా అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ ,బొంబాయి మన్నెం భాస్కర్, జానకి రాములు ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవం

పెబ్బేరు : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పెబ్బేరు ప్రాథమిక కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెబ్బేర్ మున్సిపల్ పరిధి లోని ఎనిమిదో వార్డులో నీ ప్రైమరీ స్కూల్ విద్యార్థు లకు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి వైస్ చైర్మన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రాకేష్ రెడ్డి పిల్లలకు ఆల్బెండజోల్ మందులను మింగించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, వెంకటమ్మ, శారద, నాయకులు దిలీప్ రెడ్డి, ఆశ కార్యకర్తలు ఇందిరమ్మ, టీచర్ బుసిరెడ్డి, అంగన్వాడి టీచర్లు ఉమ మహేశ్వరి, వెంకటేశ్వరమ్మ,పాల్గొన్నారు.

ఆత్మకూర్ :పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు గురువారం వైద్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ శరత్, డాక్టర్ వసంత ,మున్సిపల్ కమిషనర్ నాగరాజు ,ఆరోగ్య పరిరక్షకులు ఏ సురేందర్ గౌడ్, సామ్రాజ్యలక్ష్మి ,విద్యార్థినీలు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నివా రణ దినోత్సవం భాగంగా మండల వైద్య శాఖ డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు రాజ శేఖర్ ఆల్బెండజోల్ మాత్రలు వేశారు ఈ కార్యక మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఏ ఎన్ఎం రామచంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు

మదనాపురం : పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు నులిపురుగులను అరికట్టాలని వనపర్తి జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ రవిశంకర్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాల బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలను స్థానిక ఎంపిపి జన్ను పద్మావతమ్మ వైద్య సిబ్బందితో కలిసి వేశారు. కార్యక్రమంలో పీహెచ్సి వైద్య అధికారిని డాక్టర్ భవాని రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,వైద్య సిబ్బంది, పాఠశాలలు, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి స్కూల్ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి ప్రారంభించారు . కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్కౌ న్సిలర్ సత్యం సాగర్ నక్క రాములు డాక్టర్ రామచంద్ర రావు ,డాక్టర్ పరిమళ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రయ్యమధు, సాయి రెడ్డి ,అశోక్, చంద్రయ్య ,మహేష్ ,తిరుపతయ్య ఏఎన్ఎం చంద్రమ్మ ,ఆశా కార్యకర్త శ్రీదేవి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

రేవల్లి : మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర జీపి కార్మికులు 29వ రోజులు కావస్తున్న సమ్మె పై కేసీఆర్ స్పందించకపోవడం బాధాకర మని, సమ్మె పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి మొండి వైఖరి విడనాడి కార్మికుల సమస్యలు పరిష్కారం కృషి చేయాలని కార్మికుల ఉమ్మడి మండల అధ్యక్షుడు ఏదుల కురుమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రమోద్ రెడ్డికి హార్థిక శుభాకాంక్షలు

నవతెలంగాణ- పెబ్బేరు

బీఆర్ఎస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమితులైన వంగురు ప్రమోద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువకప్పి, శు భాకాంక్షలు తెలిపినట్లు మున్సిపల్ కో అప్షన్ సభ్యులు ముస్తాక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఖాజా, రాజా గౌడ్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

వనపర్తి : తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీ చేసినందుకు కృతజ్ఞతగా తెలంగాణ రైతుల తరఫున గురువారం వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో సీఎం కెసిఆర్, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. భారత రాష్ట్ర సమితి వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ తిరుమల మహేష్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి, ఆర్, ఎస్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ లు మాట్లాడారు. గ్రంథాలయం చైర్మన్ బీ లక్ష్మయ్య , పార్టీ సమన్వయ కర్త రాములు యాదవ్ , జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ , నాగవరం సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రాజనగరం సింగిల్ విండో డైరెక్టర్ సత్యం సాగర్ , వనపర్తి రైతు సమితి అధ్యక్షులు దేవర్ల నరసింహ మున్సిపల్ కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, సమద్ కంచె రవి, నక్క రాములు, భాషా నాయక్, వంగూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు ,అమర చింత పట్టణాలలో గురువారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఆత్మకూరు పట్టణంలోని రోడ్డు భవనాల అతిథి గృహం నుండి గాంధీ చౌక్ వరకు కాలినడకన ర్యాలీగా వచ్చి గాంధీ చౌక్ నందు ఏర్పాటుచేసిన కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ గాయత్రి ,ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, జెడ్పిటిసి శివరంజని ,పిఎసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్ రెడ్డి ,మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ ,మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో.. అమర చింత పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . అనంతరం తూక్యా నాయక్ తండా లోని ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ప్రొసీడింగ్ కాపీనీ గ్రామ నాయకులు అందజేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు నర్సింలు గౌడ్ ,మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజు , జడ్పిటిసి సరోజ వెంకటయ్య , వైస్ ఎం పిపి బాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఏపీ రాజేందర్ ,రఫీ, నాయకులు రాజేందర్ సింగ్ ఆసిరెడ్డి, మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాబు రెడ్డి ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణ తెలంగాణ చౌరస్తా వద్ద రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ ,ఎంపిపి గుంత మౌనిక మల్లేష్,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గిన్నె కొండారెడ్డి, పామాపురం సింగిల్ విండో చైర్మన్ వాసుదేవా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బీసం జయమ్మ,సీడీసీ చైర్మెన్ బీసం చెన్నకేశవ రెడ్డి, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్,ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,మార్కెట్ వైస్ చైర్మన్ యాదగిరి,జిల్లా విద్యార్థి భాగం నాయకులు శ్రీనుజీ తదితరులు పాల్గొన్నారు. రేవల్లి ఈ కార్యక్రమంలో ఎంపీపీ సేనాపతి, జడ్పిటిసి భీమయ్య ,రేవల్లి సర్పంచ్ గౌతమి శివరాం రెడ్డి. రైతుబంధు పర్మిత సభ్యుడు కాల కురుమయ్య , నాగపూర్ ఎంపిటిసి శ్రీశైలం, నాగపూర్ సర్పంచ్ జ్యోతి శ్రీను, గోపాల్ పెట్ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, తదితర రైతులు పాల్గొన్నారు.

పెబ్బేరు : తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న రుణమాఫీ అమలు రైతుల సమస్యలు తీరుతాయని మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. గురువారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో సుభాష్ చౌరస్తా నందు రుణమాఫీ అమలు ప్రకటన చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి నిరంజన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాల వేశారు. మండల పట్టణ పార్టీ అధ్యక్షులు వనం.రాములు దిలీప్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రే స్వామి సింగల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి నాయకులు ఆవుల కురుమూర్తి పెద్దింటి వెంకటేష్ మేకల ఎల్లయ్య మహేశ్వర్ రెడ్డి రాజశేఖర్ గౌడ్ ఎండి ముస్తాక్ బలరాం నాయుడు శేఖర్ గౌడ్, వేణుగోపాల్ భారతి సంబు రాము పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా పంచాయత్ రాజ్ ఇంజనీరు వారి కార్యాలయము వనపర్తి.
టెండరు ప్రకటన
టెండర్ నోటీసు నెం.DB/TO/23/2022-23 DT:28/07/2023 మొత్తం పనుల సంఖ్య (16) వనపర్తి జిల్లా లోని అభివృద్ధి పనులు కొరకు అంచనా విలువ 155.30 లక్షలు.తేది:05.08.2023 నుండి తేది:10.08.2023వరకు దరఖాస్తు చేసుకోవచ్చును. ఇతర వివరాలకు కార్యాలయం నందు సంప్రదించగలరు.
సం/-
జిల్లా పంచాయత్‌రాజ్ ఇంజనీర్ పి.ఐ.యు.డివిజన్.వనపర్తి.

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
3
శుక్రవారం 04 ఆగస్టు 2023



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



ఉప్పునుంతల : మండలంలో నూతనంగా నిర్మిస్తున్న 30పడకల ఆసుపత్రిని గురువారం జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ రమేష్‌చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసి వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని వార్డులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆసుపత్రికి సరఫరా అవతున్న మందుల వివరాలను ఫార్మసిస్ట్ శ్రీనివాసులను అడిగి తెలుసుకున్నారు. సీజర్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అందరూ సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో స్టాఫ్‌నర్స్ ఉఫత్, నజీర్ పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ పద్ధతితో వరిసాగు రైతులకు మేలు

బల్మూరు : డ్రమ్ సీడర్ పద్ధతిలో వరిసాగు రైతులకు ఎంతో మేలుకరంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి మహేష్ తెలిపారు. గురువారం మండలంలోని బాణాల గ్రామంలో వడ్డే గోవర్ధన్‌రెడ్డి పొలంలో డ్రమ్ సీడర్ పద్ధతిలో వరిసాగు పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివకృష్ణ ,రైతులు వడ్డే గోవర్ధన్ రెడ్డి,వడ్డే సందీప్ రెడ్డి,పోగుల రఘుపతి పాల్గొన్నారు.

బాండ్ ప్లాంటేషన్ తనిఖీ

బిజినేపల్లి : మండల పరిధిలోని మహాదేవ్‌పేట్ గ్రామంలో కెనాల్ బండి ప్లాంట్ టేషన్‌ను గురువారం మండల అభివృద్ధి అధికారి ఈ.కృష్ణయ్య తనిఖీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఉపాధి కూలీలతో మాట్లాడి వారి జాబ్ కార్డ్స్‌ను, మస్టర్స్‌ను, ఉపాధి హామీ రిజిస్టర్‌లను, జీపీ రిజిస్టర్‌లను పరిశీలించారు. అదే విధంగా కమ్యూనిటీ సోప్ పిట్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణపు పనులను పరిశీలించారు. అదేవిధంగా క్రీడా ప్రాంగణం ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ మల్లికార్జున్, సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎల్లూరు గ్రామ వాసికి డాక్టరేట్!

కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలోని ఎల్లూరు గ్రామానికి చెందిన కంటే నేతాజీ వృక్షశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. భారతదేశంలో అంతరించిపోతున్న రాక్షసి బల్లుల కాలంనాటి సైకస్ జాతుల సంరక్షణపై అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మునిగెల వెంకటరమణ ఆధ్వర్యంలో చేసిన పరిశోధనలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గురువారం డాక్టరేట్ పట్టాను కంటే నేతాజీ అందుకున్నారు. మరుమూల ప్రాంతమైన ఎల్లూరు గ్రామానికి చెందిన కంటే రంగన్న, రామ సీతమ్మల కుమారుడు కంటే నేతాజీ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా కొల్లాపూర్ పురపాలక సంఘం 3వ వార్డు కౌన్సిలర్ మాచుపల్లి బాలస్వామి, కాంగ్రెస్ టీపీసీసీ నాయకుడు చింతల పల్లి జగదీశ్వర్‌రావు, కార్యనిర్వాహక కార్యదర్శి రంగినేని జగదీశ్వర్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు అకునమోని రాముయాదవ్, మండల అధ్యక్షులు మీనుగా పరశురాం నాయుడు, కాంగ్రెస్ పురపాలక సంఘం అధ్యక్షుడు మండ్ల కాంతారావు, ఎల్లూరు గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు అభినం దించారు. కంటే నేతాజీ మరెన్నో పురస్కారాలు అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

నాగర్‌కర్నూల్ వాసికి డాక్టరేట్

కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన వేముల రామన్ గౌడ్‌కు రాజస్థాన్ రాష్ట్రంలోని ఆల్వార్ సన్‌రైజ్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా ప్రధానం చేసినట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంత బజార్ వీధికి చెందిన వేముల రామన్‌గౌడ్ మహబూబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. రామన్‌గౌడ్ "భారతదేశంలో ఆంగ్ల నవలలు"(ద పెర్ఫార్మెన్స్ ఆఫ్ స్పీచ్ అక్ట్స్ ఆఫ్ ఇండియన్ నావెల్స్ ఇన్ ఇంగ్లీష్)పై చేసిన పరిశోధనకు డాక్టరేట్ పీహెచ్‌డీ పట్టాను పొందారు. రామన్ గౌడ్ డాక్టర్ విభా గుప్తా దిశా నిర్దేశంలో ఈ పరిశోధనను కొనసాగించారు. రామన్‌గౌడ్‌కు డాక్టరేట్ డిగ్రీ లభించడం పట్ల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, తోటి అధ్యాపక బృందం, విద్యాభిమానులు నాగర్‌కర్నూల్ పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

విద్యుత్తు షాక్‌తో పాడి ఆవు మృతి

వెల్దండ : మండల పరిధిలోని మైసమ్మ తండాకు చెందిన వడ్తవత్ శ్రీరామ్ పాడిఆవు వ్యవసాయ పొలంలో గడ్డి మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాకుకు గురైమృతి చెందింది. పాడిఆవుతో జీవనం సాగించే శ్రీరామ్ ఆవు మృతి చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపిన్చారు. ఆవు విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. ఈ మేరకు తనను ఆదుకోవాలని కోరుతూ విద్యుత్ శాఖ ఏఈకి వినతిపత్రం అందజేశారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

బిజినేపల్లి : మండలం కేంద్రంలో మా తోటి విద్యార్థి 1996-97 బ్యాచ్ అయినా సామ వెంకటేష్ మరణించినందున వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లు గుర్తించి స్నేహితులందరం కలిసి రూ.27వేలు చనిపోయిన మా ప్రియ మిత్రుని కుటుంబానికి అందించామని ఈశ్వర్ తెలిపారు. సహాయం చేసిన వారికి వెంకటేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సాయం చేసిన వారిలో సిద్దుల యాదగిరి, జైపాల్, అక్బర్, అనిల్, చంద్రోజీ, శివాజీ, నరేందర్, శ్రీను, పెద్ద పార్వతమ్మ, వసంత, లక్ష్మి ఉన్నారు.

'విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలి'

తాడూర్: విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణలో భాగంగా జడ్పీహెచ్‌ఎస్ మేడిపూర్ పాఠశాలలో గురువారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ భాస్కర్‌రెడ్డి హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను, మెలకువలను గుణాత్మకమైన విద్యకు తోడ్పాటును అందించాలని అలాగే విద్యార్థులలో తెలుగు విద్యార్థుల భాషపై మక్కువ పెంపొందించాలని విద్యార్థులకు తెలుగు భాషపై ఆసక్తిని పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా తెలుగులో చదవడం, రాయడం ప్రతి విద్యార్థికి వచ్చి ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆఫీసర్ వి.తిరుపతయ్య, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పదోన్నతి పొందిన రామ్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి తహసిల్దార్ బాధ్యతలు నిర్వహించి ఇటీవల పదోన్నతి పొందిన రామ్‌రెడ్డిని స్థానిక నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. కల్వకుర్తి ఎత్తిపోతాల పథకం డిప్యూటీ కలెక్టర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరిం చారు. సింగల్ విండో చైర్మన్ జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, పార్టీ నాయకులు కిషోర్ రెడ్డి, జమ్మల శ్రీకాంత్ ఆయనకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. తహసీల్దారుగా కల్వకుర్తి ప్రజలకు ఆయన ఎంతో సేవలు అందించాలని కొనియాడారు.

'బిడ్డలకు తల్లి పాలు శ్రేష్ఠమైనవి'

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని చెంగుట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాలు వారోత్సవల కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ఖరుణశ్రీ పాల్గొన్నారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన భోజనాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి గ్రామపంచాయతీలో ఫుల్ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం-2లో గురువారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ విజయ, వెల్దండ డాక్టర్ స్వరూప, అంగన్వాడీ సూపర్ వైజర్ శ్రీమతమ్మ, టీచర్స్ మనమ్మ , ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

ఈనెల 10 నుంచి ఎమ్మెల్యే పాదయాత్ర

నవతెలంగాణ-తెలకపల్లి

మండలంలోని పేద ప్రజల సమస్యల పరిష్కారం చేసి ప్రభుత్వ సంక్షేమలను ప్రజలకు చేరువ చేసేందుకు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఈనెల10న మండల పరిధిలోని గౌరారం గ్రామం నుండి పాదయాత్ర చేయనున్నట్టు డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఏసీ ఫంక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మండల అధ్యక్షులు ఈదుల నరేందర్‌రెడ్డి, ఎంపీపీ కొమ్ము మధు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, మండల కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు, పీఏసీఎస్ చైర్మన్ డి.భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, ఎంపీటీసీలు ఆర్.రమేష్, లక్ష్మమ్మ, విజయలక్ష్మి, రైతుబంధు మండలాధ్యక్షులు జి.మాధవరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

'గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయండి'



కందనూలు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు, ఆరు సంవత్సరాల నుంచి ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసి ఇప్పుడు వివిధ రకాల ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి వెంట వెంటనే అటు గ్రూప్స్ పరీక్షలు, ఇటు గురుకుల పరీక్షలు నిర్వహించడం వల్ల నిరుద్యోగ అభ్యర్థులు ఏ పరీక్షలకు సన్నద్ధం కావాలో తెలియక తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కుంభం రామకృష్ణగౌడ్ ఆరోపించారు. గురువారం జిల్లా గ్రంథాలయం ముందు నిర్వహించిన నిరుద్యోగ అభ్యర్థుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి 23వరకు వివిధ రకాల గురుకుల పరీక్షలు, గురుకుల పరీక్షల సెంటర్లు వివిధ దూర ప్రాంతాలలో ఉన్నాయని, పరీక్ష సెంటర్లకు ఒక రోజు ముందే వెళ్లాల్సి వస్తుందన్నారు. ఒక్కొక్క గురుకుల పరీక్ష మూడు రోజులలో, మూడు సెంటర్లలో రాయాల్సి ఉందన్నారు. గురుకుల పరీక్షలు రాయడానికే మేము ముప్పు తుప్పలు పడుతున్నామన్నారు. ఇక ఇదే నెల 29, 30 తేదీలలో గ్రూప్-2 పరీక్ష ఉందని, ఈ సమయంలో గ్రూపులో పరీక్ష నిర్వహించడం వల్ల సరిగ్గా రాయలేమని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల సిలబస్, గ్రూప్-2 సిలబస్ వేరువేరుగా ఉండడం వల్ల నిరుద్యోగ అభ్యర్థులు గ్రూప్-2 పరీక్షకు సరిగా సన్నద్ధం కాలేకపోతున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గ్రూప్-2 పరీక్షను 2నెలలు వాయిదా వేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త సంజయ్, నిరుద్యోగ అభ్యర్థులు శ్రీకాంత్, గోవర్ధన్, మొగులాల్, కరుణాకర్, శ్రీహరి, రాజు, పరశురాములు, నవీన్, హరీష్, వెంకటరమణ, గిరి, శ్రీను పాల్గొన్నారు.

ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు : కలెక్టర్



కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ చుట్టూ ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు నోటిఫై చేసేందుకు కేంద్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన అటవీశాఖతో పాటు ఆర్‌అండ్‌బీ, నీటిపారుదల, వ్యవసాయ, మైనింగ్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎకో సెన్సిటివ్ ప్రతిపాదనలు, వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఉద్యానవనాలు, వన్యప్రాణుల అభయారణ్యాల చుట్టూ ఉన్న సున్నితమైన మండలాల కోసం మార్గదర్శకాల ప్రకారం 10కిలో మీటర్ల పరిధిలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాల పూర్తి సమాచారంతో వచ్చే వారం నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాస్థాయి కమిటీ ఆధ్వర్యంలో తప్పనిసరిగా అనుమతి పొందాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి మాట్లాడుతూ జాతీయ వన్యప్రాణుల బోర్డు 2020, నవంబర్ 4న నిర్వహించిన సమావేశంలో వన్యప్రాణుల సంరక్షణ వ్యూహం రూపొందించారన్నారు. పర్యావరణ సంరక్షణ చట్టం 1986 సెక్షన్3(వీ), పర్యావరణ రక్షణ నిబంధనలను అనుసరించి జాతీయపార్కులు, వన్యప్రాణుల అభయారణ్యం పరిధిలో 10కిలో మీటర్ల పరిధిలోని భూభాగం ఎకో సెన్సిటివ్‌గా నోటిఫై చేసినట్లు ఆయన తెలిపారు. కేంద్ర పర్యావ రణ, అటవీశాఖ జాతీయపార్కులు, వన్యప్రాణుల అభయారణ్యం చుట్టూ ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు డీఎఫ్ఓ తెలిపారు. నాగర్‌కర్నూలు జిల్లా పరిధిలోని అమ్రాబాద్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వచ్చే ఎకో సెన్సిటివ్ జోన్ మండలాలు గ్రామాల వివరాలను తెలుపుతూ మ్యాప్‌ను ప్రదర్శిస్తూ వివరించారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో పులులు, వన్యప్రాణుల సంరక్షణకు తీసుకోవలసిన చర్యలపై ఆయన వివరించారు. నిషేధిత కార్యకలాపాలను వాణిజ్య మైనింగ్ కాలుష్యానికి కారణమయ్యే పరిశ్రమలు గాలి, నీరు, నేల, శబ్దం వంటి పరిశ్రమలు బహిర్గత విద్యుత్ తీగల ఏర్పాట్లు రోడ్ల విస్తరణ వంటివి నిషేధిత జాబితాలో ఉన్నాయన్నారు. వ్యవసాయ ఉద్యాన పద్ధతుల వ్యవసాయ అనుబంధ రంగం కార్యకలాపాలను అనుమతించ బడ్డాయని ఆయన వివరించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈ దామోదర్ రావు, వ్యవసాయ శాఖ ఏడి కనకరాజు, ఆర్‌అండ్‌బీ డీఈ నాగలక్ష్మి, మైనింగ్, నీటిపారుదల శాఖల అధికారులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు లక్కీడిప్ : కలెక్టర్



రాష్ట్ర ప్రభుత్వ విడుదల చేసిన జీవో ఎంఎస్ 86 ఎక్సైజ్ పాలసీ ప్రకారం మద్యం దుకాణాల రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, గౌడ కులస్తులకు లక్కీ డ్రా ద్వారా కేటాయించినట్లు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశాల్లో మద్యం దుకాణాల రిజర్వే షన్ల ప్రక్రియను కలెక్టర్ లక్కీడిప్ ద్వారా చేపట్టారు. గౌడ కులస్తులకు షాప్ నెంబ ర్ 15, 29, 39, 35, 42, 36, 12, 40, 62నెంబర్ల 9 మద్యం దుకాణాల ను గౌడ్ కులస్తులకు కేటాయించారు. ఎస్సీలకు కేటాయించిన షాప్ నెంబర్లు 1, 8, 58, 30, 54, 49, 27, 10, 21 నెంబర్ల 9 మద్యం దుకాణాలను షెడ్యూల్డ్ కులాలకు కేటాయించారు. ఎస్టీలకు అచ్చంపేట ఏజెన్సీ ప్రాంతంలోని 64, 65, 66, 67 నెంబర్ల 4 మద్యం దుకాణాలు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నా మన్నారు. నాగర్‌కర్నూలు జిల్లాలో 67 రిటైల్ మద్యం దుకాణాలకుగాను ఏజెన్సీ డివిజన్‌లో ఎస్టీలకు 4, ఎస్సీలకు 9, గౌడ కులస్తులకు 9 మద్యం దుకాణాలు కేటాయించామన్నారు. మిగతా 45 మద్యం దుకాణాలను జనరల్ కేటగిరికి ఇవ్వ నున్నట్లు కలెక్టర్ చెప్పారు. మద్యం షాపుల ప్రక్రియను పూర్తి పారదర్శకతతో చేపడుతారని, వ్యాపారులు మద్యం దుకాణాల కేటాయింపుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి షేక్ ఫయాజుద్దీన్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్‌రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్.జి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ పర్యవేక్షకు లు రాంజీ, సహాయ ఎక్సైజ్ శాఖ అధికారి బి.సుధాకర్, సీఐలు, ఎస్సై జగన్ పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మన్‌ను నియమించాలి

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ



అచ్చంపేట రూరల్ : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాగర్‌కర్నూలు జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశం అచ్చంపేటలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు నందిపేట భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ తల లేని మొండెములాగా తయారయిందని రాష్ట్ర వ్యాప్తంగా దళితులు గిరిజనులపై జరుగుతున్న దాడులను గురించి చెప్పుకోవడానికి కమిషన్ చైర్మన్ పాలకమండలి సభ్యులు లేనందున వారిని పట్టించుకునే నాధుడు లేడన్నారు. 2019 నుండి ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు చెల్లించడం లేదని, కావున ప్రభుత్వం బకాయిలను వెంటనే చెల్లించాలని అర్హులైన పేద దళితులకు దళితబంధు వర్తింపజేయాలని ప్రతి నియోజకవర్గానికి 3వేల మందికి యూనిట్లు వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 342 ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు 101 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా ఇవ్వాల్సి ఉండగా ఎక్కడ ఉచితంగా ఇవ్వడం లేదని, దీనిని 300 యూనిట్లకు యూనిట్లకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు వెంటనే చైర్మన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షులు గురజాల అశోక్, జిల్లా నాయకులు బొల్లె జగన్, బత్తిని రాజు, మంత్రి వెంకటయ్య, వెల్దండ మండల కన్వీనర్ పాండు, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కందనూలు : మిషన్ భగీరథ కార్మికు లతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందని వారి సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం మిషన్ భగీరథ కార్మికుల జేఏసీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు వాల్య రవీందర్ వెంకటేష్ రమణ రాజు సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

కందనూలు : మిషన్ భగీరథ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెం. 60 ప్రకారం జీతాలు పెంచాలని జిల్లా కేంద్రంలో ఉన్న కలెక్టర్ కార్యాలయం ముందర మిషన్ భగీరథ కార్మికులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. గురువారం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జిల్లా కేంద్రంలో ఉన్న సింగిల్విండో మినీ ఫంక్షన్ హాల్ నిర్వహించారు. అనంతరం అక్కడినుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ రాష్ట్ర జేఏసీ నాయకులు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, టి, కిరణ్ కుమార్, మారేడు శివశంకర్ మిషన్ భగీరథ కాంట్రాక్టు యూనియన్ ఏఐటియుసి, జిల్లా అధ్యక్షుడు రాము, జిల్లా కార్యదర్శి కుమారు, నవీను, హరీష్, సురేష్ నవీన్ లవన్ భాస్కర్ అర్జున్, 150 మంది మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు,

'పీహెచ్‌డీ అధ్యాపకులతో విద్యార్థులకు మేలు'

బల్మూరు : మండలంలోని శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇద్దరు పీహెచ్‌డీ అధ్యాపకులు రావడం విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్.రామచంద్రం అన్నారు. కొండనాగుల డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్ వెంకటయ్య, మ్యాథమెటిక్స్ లెక్చరర్ అశోక్‌కుమార్ ఇటీవల పీహెచ్‌డీ పట్టా పొందడం పట్ల కళాశాల సిబ్బంది అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రవి, జానీ బాబు, దూప్‌సింగ్, లక్ష్మణ్‌గౌడ్, వెంకటస్వామి, ఈశ్వర్, లాల్ కృష్ణ, గోపాల్, శివ, మల్లయ్య, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పూలే గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలకు స్థలం కేటాయించి సొంత భవనం నిర్మించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిపేట భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలె గురుకుల పాఠశాల హాస్టల్ ను కెవిపిఎస్ బృందం సందర్శించి సర్వే నిర్వహించారు. అదేవిధంగా తరగతి గదులను కిచెన్ రూమ్ పరిశీలించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు హుస్సేన్, జగదీష్ బాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో జూపల్లి చేరికతో సంబరాలు

కొల్లాపూర్ రూరల్ : పట్టణంలో భారీ బైక్ ర్యాలీ.చౌరస్తాలో బాణాసంచా కాల్చి చేరికను స్వాగతించిన అనుచరులు గురువారం మాజీ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఢిల్లీలోని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలో వారి చేరికను స్వాగతిస్తూ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో జూపల్లి ప్రధాన అనుచరులు సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు జూపల్లి యువసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

'రైతుబాంధవుడు సీఎం కేసీఆర్'

కందనూలు : దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని విధంగా, ఏ ముఖ్యమంత్రి చేయని విదంగా రైతాంగ అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్రంగా కృషి చేస్తున్నారని డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకానీ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. రైతులకు రుణమాఫీ కోసం కార్యాచరణ రూపొందించడం పట్ల ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆదేశానుసారం గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున సంబరాలు చేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటున్న సీఎంకు రైతాంగం పక్షాన, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తెలకపల్లి : తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని మండల పార్టీ అధ్యక్షులు ఈదులు నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీ మేరకు లక్ష రూపాయల రుణమాఫీ ప్రారంభించడంపై నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశం మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బల్మూరు : రైతును రాజు చేయడమే కేసీఆర్ లక్ష్యమని రైతు సమన్వయ సంఘం జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్ నరసింహ గౌడ్ , ఎంపీపీ వేనేపల్లి అరుణ నరసింహ రావు, సింగిల్ విండో చైర్మన్ నరసయ్య యాదవ్, చుక్కా రెడ్డి, గోపాల్ నాయక్, శివశంకర్, భూషన్న, తిరుపతయ్య, సుల్తాన్, శివ శంకర్, సురేందర్, సహదేవ్, గోదల్, అంకులయ్య, రాములు ఉన్నారు.

తాడూరు : రైతు రుణమాఫీ వెంటనే పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించి సెప్టెంబర్ 2లోగా లక్ష లోపల రుణమాఫీ చేయాలని సీఎం కేసీఆర్ ప్రకటించారన్నారు. కార్యక్రమంలో ఇంద్రకల్, మేడిపూర్, శిర్సివాడ, గోవిందా పల్లి, అంతారం రైతులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలోని ముక్కుడిగుండం, యన్మన్‌బెట్ల గ్రామాలలో రైతులకు ఒక లక్ష రుణ మాఫీ చేసిన సందర్భంగా గ్రామ రైతులు, ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భోజ్య నాయక్, సర్పంచ్ సభావత్ దశరథం నాయక్, సీనియర్ నాయకులు ముచర్ల వేణుగోపాల్ యాదవ్, బెమిని మల్లయ్య, బెమిని శేసయ్య, కొమ్మరాజు, ఆడేం మహేష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వెల్దండ : తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రూ.1లక్ష రుణమాఫీ ప్రకటించడం పట్ల మండల కేంద్రంలో మండల బారాస అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ భూపతిరెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయ ప్రకాష్, రైతు సమితి అధ్యక్షులు భాస్కర్‌రావు, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, నాయకులు ఆనంద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్, ఉప సర్పంచ్ నర్సింహ, జంగయ్య, జగదీష్, వెంకయ్య, వెంకటేష్, సమీర్, రైతులు పాల్గొన్నారు.

పదర: తెలంగాణ రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని పదర మండలం జడ్పీటీసీ రాంబాబు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం సీఎం కేసీఆర్ రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయమని ఆదేశించిన మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు నిర్వహించి సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు గువ్వల బాలరాజ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జగపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాసులు, రైతు సమన్వయ మండల అధ్యక్షులు నీలం రాజు, ఎంపీటీసీలు సునీత శ్రీను, ఎల్లమ్మ శ్రీను, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ యాదవ్, వార్డు మెంబర్ అజయ్ యాదవ్, బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి మహేష్, నాయకులు నిరంజన్, పాలింకులు, శ్రీను, వెంకటయ్య, అనిల్, పెద్దిరాజు, మల్లేష్, ఎల్లయ్య, జీటీయాదవ్ పాల్గొన్నారు.

వంగూర్ : మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని రైతులు తీసుకున్న లక్షల్లోపు రుణాలను మాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మను సురేందర్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు గణేష్ రావు, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్, సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లా గౌడ్, జంగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ రాజా రంగారావు, మండల ఉపాధ్యక్షులు తవిటి నాగేష్ ముదిరాజ్, బీసీ సంఘం మండల అధ్యక్షులు బాలస్వామి గౌడ్, నరేందర్‌గౌడ్, హరినాథ్, సద్దాం, శ్రీను ముదిరాజ్, మురళి, దామోదర్, కోటయ్య రైతులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : రైతులు మెచ్చిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ప్రకటించటంతో మండల కేంద్రంతో పాటు గుమ్మకొండ, బావాజీపల్లి, చేగుంట, గోరింట, మారేపల్లి తదితర గ్రామాలలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చిత్రపటా లకు పాలాభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షు లు వేణుగోపాల్ గౌడ్, ఎంపీటీసీ లీలావతి, ఉపసర్పంచ్ ఇబ్రహీం, జిల్లా మార్కెట్ డైరెక్టర్ కవిత, నాయకులు స్వామి, కొత్త వెంకటేష్, శివ, రమాకాంత్, రైతులు పాల్గొన్నారు.

కోడేరు : సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ చేస్తుండడంతో టిఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

కల్వకుర్తి : రైతులకు రుణమాఫీ చేయాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించడం పట్ల పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికార పార్టీ నాయకులు రైతు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మాజీ చైర్మన్ శ్రీశైలం స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

బల్మూరు : నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ గురువారం మండలంలోని వివిధ గ్రామా లలో నిర్వహించారు. మండలంలో 2వేల మంది చిన్నారులను అర్హులైన వారిని గుర్తించి అందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసినందుకు వైద్య సిబ్బంది, అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిర్వహించారని వైద్యాధికారి ప్రశాంతి తెలిపారు. మాల కేంద్రంలోని ఒకటి, మూడు అంగన్వాడీ కేంద్రాలలో ఎంపీడీవో దేవన్న పంచాయతీ కార్యదర్శి చందర్ నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి, వైద్య సిబ్బంది అంగన్వాడీ టీచర్లు జయప్రద, శ్రీదేవి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని పాలెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నులిపురుగు దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల పరిషత్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ గోవిందు లావణ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ ఆలోచన, ఎంపీహెచ్ సీఓ, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వెల్దండ : ప్రతి విద్యార్థికి నులిపురుగుల మాత్రలు అందించాలని ఎంపీపీ విజయ, వెల్దండ వైద్యాధికారి స్వరూప అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల, కస్తూర్బా పాఠశాల, తదితర పాఠశాలల్లో విద్యార్థులకు వైద్యశాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పుష్పలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని మండల వైద్య అధికారి డాక్టర్ స్వప్న చిన్నారులకు సూచించారు. విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మండల పరిధిలోని అన్ని అంగన్వాడి సెంటర్లలో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో, కళాశాలలో ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు అందరికీ జాతీయ నులి పురుగుల నిర్మూలనలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వైద్యాధికారి స్వప్న చిన్నారులకు మాత్రమే వేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లీలావతి, మార్కెట్ డైరెక్టర్ కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వ ర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది, డాక్టర్ ఇస్మాయిల్, హెల్త్ సూపర్వైజర్ గౌస్, సునాదమ్మ పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల ఎంపీపీ సభవత్ భోజ్యనాయక్ గురువారం కొల్లాపూర్ కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ హాస్పిటల్ చైర్మన్ జం బులయ్య, సింగిల్ విండో చైర్మన్ కృష్ణయ్య, డాక్టర్ చంద్రశేఖర్, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉరేసుకుని స్కూల్ స్వీపర్ల నిరసన



కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీపార్క్‌లో ఉరేసుకుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్ వెంకటయ్య గౌడ్ అర్జున్ మామదల్లి రామస్వామి నారాయణ గౌడ్ వెంకటయ్య గౌడ్ నారాయణ నిరంజన్ పుల్లయ్య జయమ్మ అర్ధారళి నారాయణ ఈశ్వరమ్మ రామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మద్దతు : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో గాంధీ పార్క్ ఆవరణలో స్కూల్ స్వీపర్ల "39"వ రోజు నిరాహార దీక్షకు తెలుగుదేశం పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి ఎండి జాఫర్ పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ ఉపాధ్యక్షులు శ్రీరామ్ మండల అధ్యక్షులు రాము నాగరాజు శివ స్కూల్ స్వీపర్లు అధ్యక్షులు బి.యాదగిరి గౌడ్, బి.వెంకటయ్య గౌడ్ అర్జున్ నరసింహ రామేశ్వరమ్మ రామలక్ష్మమ్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం

కొల్లాపూర్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే అసెంబ్లీ ముట్టడిస్తాం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలో పని చేస్తున్న 50వేల మంది గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి వీడి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు చేస్తున్న సమ్మె 29వ రోజు చేరుకున్న సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కురుమయ్య, ఆశన్న, బాల స్వామి, పరమేష్, సత్యం, చంద్రమ్మ, నరసింహ, సాయిరాం మహబూబ్. వెంకటేష్, బాలరాజ్ పాల్గొన్నారు.

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,751 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వారు కార్మికులకు వెంటనే పీఆర్సీ అమలు చేయాలని కనీస వేతన 26వేలు అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయ తీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె 29 రోజుకు చేరుకున్న సందర్భంగా బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాము, కురుమయ్య, వెంకటయ్య, తిరుపతయ్య, బాలస్వామి, కృష్ణయ్య, కాసిం, ఈసూఫ్, శాంతయ్య, కృష్ణ, వెంకటరెడ్డి, రాము, నాగయ్య, సిరాజ్, తిరుపతయ్య, ఎల్లయ్య, కురుమయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, అలివేలమ్మ దేవేంద్రమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

బల్మూరు : గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన ఎస్ఎంఎస్ 29వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన పంచాయతీ కార్మికులు కొత్త తరహాలో మైకులు డెక్కులు పెట్టి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని ఆ గ్రామపంచాయతీలో కార్మికులు పాల్గొన్నారు.

వంగుర్ : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు మౌగులాల్ డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జనార్దన్, బాలనారాయణ, లక్ష్మయ్య, రేణుక, రాఘవేందర్ పాల్గొన్నారు.

వెల్దండ : మండలం గ్రామపంచాయతీ కార్మికులు 29 రోజుల దీక్షలలో భాగంగా గురువారం ఉరితాళ్ళతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మురళీధర్, మండల అధ్యక్షులు యాదయ్య, విమల్ నాయక్, భోజయ్య, మహిపాల్, పరమేష్, గాలయ్య, వెంకట్ రామ్, రామచంద్రయ్య, మహిళ కార్మికులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల 29వ రోజు నిర వధిక సమ్మెలో భాగంగా బస్టాండ్ లో వంట-వార్పు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు పి.రాములు, మండల కార్యదర్శి సాయిబాబు, శ్రీను, కృష్ణయ్య, కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్ర వివరాలను యుడైస్ ప్లస్ పోర్టల్‌లో నమోదు చేయాలి

తెలకపల్లి : విద్యార్థుల సమగ్ర వివరాలను యుడైస్ ప్లస్ పోర్టల్ లో నమోదు చేయాలని అలాగే విద్యార్థులను ప్రమోట్ చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి మురళీధర్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు తెలుగు శిక్షణ శిబిరం ముగింపు సమావేశం నిర్వహించారు. సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి శంషోద్దీన్, మండల విద్యాధికారి చంద్రుడు నాయక్, నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, ఎస్ఆర్పి మణికంఠ, ఎమ్మార్పీలు బాలరాజు, జైపాల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట
గద్వాల
4
శుక్రవారం 4 ఆగస్టు 2023



ఖాళీల వివరాలు ఇవ్వాలి : కలెక్టర్



జోగులాంబ గద్వాల : ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వీఆర్ఏల ఉద్యోగ భర్తీల కొరకు ఆయా ప్రభుత్వ శాఖలలో ఖాళీ పోస్టుల వివరాలు తక్షణమే ఇవ్వాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లా అధికారులకు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ సమావేశం హాల్‌లో అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వీఆర్ఏలుగా పనిచేసిన వారిని ఇతర ప్రభుత్వ శాఖలలో భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినందున , ప్రతి శాఖ వారి పరిధిలో ఉన్న ఆఫీస్ సబార్డినేట్, స్వీపర్ , వాచ్‌మెన్ పోస్టులకు సంబంధించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ శాఖలో ఎన్ని పోస్టులు మంజూరైనవి, ఎంత మంది పని చేస్తున్నారు.. ఇంకా ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రతి శాఖ వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు తమ తమ శాఖలలో ఉన్న ఖాళీలను తెలుపుతూ జిల్లా ట్రేసరి కార్యాలయంలో ఉన్న సమాచారం ప్రకారం వెంటనే పూర్తి నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. అదేవిదంగా మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ఖాళీలను కూడా పంపాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, రెవెన్యూ కల్లెక్టర్ చీర్ల శ్రీనివాసులు, ఆర్‌డీ ఓ చంద్ర కళ , ఏ ఓ భద్రప్ప, జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు లక్కీడిప్ ..



2023 – 25, సంవత్సరానికి గాను నూతన అబ్కారీ మద్యం దుకాణాల కేటాయింపు నకు రిజర్వేషన్లను ఖరారు చేయడానికి ఆబ్కారి శాఖ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి లక్కీడిప్ చేపట్టారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా లో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో (36) ఏ 4 మద్యం షాపులకు గాను 11 మద్యం దుకాణాల రిజర్వేషన్లను ఖరారు చేశామని, గౌడ కులానికి సంబం ధించి (05), ఎస్సీలకు సంబంధించి (06)మద్యం దుకాణాలకు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశామని పేర్కొన్నారు. మిగతా 25 మద్యం దుకాణాలకు జన రల్ క్రింద కేటాయించామని, లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు జరిగిందన్నారు. గౌడ కులస్తులకు 31,14, 15, 27, 12, దుకాణాలు, ఎస్సీలకు 29, 20, 21, 16,08, 30, నెంబర్ లు గల దుకాణాలు, కేటా యించినట్లు తెలిపారు. శుక్రవారం గెజిట్ విడుదల అవుతుందని, దరఖాస్తు ల స్వీకరణ ఉంటుందని, దరఖాస్తు ల స్వీకరణ కు ఈ నెల 18-8-2023 చివరి తేదీ అని పేర్కొన్నారు. తేదీ 21న డ్రా ఉంటుందని, ఉదయం 11. గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రూమ్ నెంబర్ ఎస్22 ఐ డీ ఓసీ కార్యాలయంలో తీయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారిఏ ఈ నర్సింహ రెడ్డి, ఎస్సీ, బీసీ, సంక్షేమ అధికారి శ్వేత ప్రియదర్శిని, హాస్టల్ వెల్ఫేర్ అధికారి పవన్, పటేల్, బానోత్, గోపాల్, హన్మనాయక్, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు



ఉండవల్లి: మండల కేంద్రంలోని బాలుర హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్లో సందర్శించి అక్కడ విద్యార్థుల సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత భవనం లేక అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పేదవిద్యార్థులకు అందించాల్సిన పుస్తకాలు, నోటు పుస్తకాలు , దుస్తులు, పెట్టెలు, బాక్సు తదితర వస్తువులు అందించడంలో జిల్లా అధికారులు పూర్తిగా విఫల మయ్యారని విమర్శించారు. అద్దె భవనంలో కొనసాగిస్తున్న హాస్టల్లో ఆ సౌకర్యాల మధ్య విద్యార్థులు కాలం వెళ్లదీస్తుండటంతో విద్యలో వెనుక బడుతున్నారని అన్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు , గదుల కొరత తదితర సమస్యలు విద్యార్థులను పీడిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకుని ఉండవల్లిలోని బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్లో నెలకొన్న విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరిక



కోస్గి : కొడంగల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో ఏఐసీసీ అధినేత మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మాజీ ఎమ్మెల్యే వెంబడి బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు , మాజీ ఎంపీటీసీ అన్న కిష్టప్ప, మద్దూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డిలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు చమర గీతం పాడే సమయం ఆసన్నమైందని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ మెంబర్ వార్ల విజయ్ కుమార్ ఉన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి : జెడ్పీ చైర్‌పర్సన్



గట్టు: గద్వాలలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుప తయ్య అన్నారు. గురువారం మండలంలోని గంగిమాన్‌దొడ్డి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుప తయ్యని జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్‌కు పూలమొక్క అందించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ గద్వాలలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు మీ అందరి సహకరించాలని అన్నారు. కార్యకర్తలు మాట్లాడుతూ ఎప్పుడు మీ వెంటే ఉంటామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తుమ్మల బాయి, నర్సింహులు, కావాలి రాముడు పాల్గొన్నారు.

మానవపాడులో 'హరితహారం'

ఉండవల్లి : ఎనిమిదో విడుత హరితహారంలో భాగంగా ఖాళీ ప్రదేశాల్లోనూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారులు ముసాయిదా బేగం నిర్వహించారు. గురువారం మనవపాడు మండలంలోని రైల్వే స్టేషన్ సమీపంలో 300 మొక్కలు పైగా నాటే కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు , ఏ పీ ఓ, పంచాయతీ కార్యదర్శులు , ప్రజాప్రతినిధులు , కూలీలు పాల్గొన్నారు.



వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

ఉండవల్లి : వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వ ఆదుకోవాలని కేవీపీఎస్ అధ్యక్షులు రాజు అన్నారు. గురువారం కేవీపీఎస్, సీఐటీయూ ఆధ్వర్యంలో వరదబాధితుల సహాయార్థం విరాళాలు సేకరించారు. మాలపాడు మండల కేంద్రంలోని ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. గురువారం నాటికి రూ.3,250లు వ్యాపారస్తులు అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో ములుగు ,భూపాలపల్లి , వరంగల్ , హనుమకొండ తదితర ప్రాంతాల్లోని ప్రజలు సర్వస్వం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల సహాయార్థం రూ.2000 కోట్లకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మానవపాడు మండల అధ్యక్షులు రాజు , సీఐటీయూ నాయకులు రామాంజనేయులు, మాలిక్ భాష తదితరులు పాల్గొన్నారు.



రైతు రాజ్యం కేసీఆర్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ – జోగులాంబ గద్వాల

రైతు రాజ్యం కేసీఆర్‌తోనే సాధ్యం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం నుంచి సెప్టెంబర్ 15 వరకు రైతు రుణమాఫీ చేయడానికి పూర్తిచేయాలని సీఎం కేసీఆర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో గద్వాల జిల్లా కేంద్రంలోని రైతు రుణమాఫీ పునప్రారంభం సంద ర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రైతులతో కలిసి ఎమ్మెల్యే రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి, రైతు బాంధ వుడు అని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా రైతులకు అందిస్తు న్నారన్నారు. రైతుబంధు , రైతు బీమా, 24 గంటల ఉచిత కరెం టు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర వాటిని అమలు చేస్తున్నారన్నారు. సీఎం 58వేల వరకు రైతుల రుణమాఫీ పూర్తి చేశారని, నేటి నుంచి పున ప్రారంభించి 1రూ.9 వేల కోట్లతో రైతుబంధు తరహాలోని దశలవారీగా సెప్టెంబర్ రెండో వారం వరకు రైతులకు పూర్తిస్థాయిగా రుణమాఫీ చేసే విధంగా ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి, రైతు బంధు సమితి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు ఎలాంటి మధ్యవర్తి లేకుండా ప్రతి ఇంటికి అందించిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. రైతులు సీఎం కేసీఆర్, తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్ , ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, శ్రీను, దౌలు, మహేష్, నరహరి గౌడ్ , కృష్ణ, సర్పంచులు వాసు , శివారెడ్డి , వ్యవసా య మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అద్భుతం : ఎమ్మెల్యే

ఊట్కూర్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ పునఃప్రారంభించడంతో మండల కేంద్రమైన ఊట్కూర్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలు వేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత నిరుపేదల సంక్షేమానికి వివిధ


జోగులాంబ గద్వాలలో..

సంక్షేమ పథకాలను సీఎం అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు బాల్‌రెడ్డి , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, రైతు సమన్వయ కార్యకర్త సుధాకర్ రెడ్డి , ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్‌రెడ్డి, వైస్ఎంపీపీ ఎల్లా గౌడ్ , బీ ఆర్ఎస్ గ్రామ , మండల నాయకులు లక్ష్మారెడ్డి, శేఖర్ రెడ్డి , శివరా మరాజు ,ఎస్ ఎం. షకీల్ , అనిల్ రెడ్డి, ఈ ర్షత్, జమీర్ అలీ , కల్వాల్ సమీ, జయ ప్రకాష్ రెడ్డి, భీమయ్య, వెంకటేష్ గౌడ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..

నారాయణపేటటౌన్ : సీఎం కేసీఆర్ హమీ మేరకు.. రైతులకు లక్ష రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రుణమాఫీ ఆగస్టు 3 ప్రారంభి ంచాలని ముఖ్యమంత్రి నిర్ణయించిన శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మే రకు, నారాయణ పేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ఆదే శాల మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ సాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హరినారాయణభట్టడ్, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు గందే చంద్రకాంత్, ప్రతాప్ రెడ్డి, ఖన్నా జగదీష్, దొడ్డి కథలప్ప (కార్తీక్) జీ. వినోద్, శేఖర్ రెడ్డి, బండి శివరాం రెడ్డి, బుల్లెట్ రాజు, సతీష్ గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రైతున్నల అభివృద్ధే లక్ష్యం..

కోస్గి : రైతున్నల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్యాసం రామకృష్ణ అన్నారు. గురువారం సీఎం కేసీఆర్ రుణమాఫీ ప్రకటించడం


ఊట్కూర్‌లో..

పట్ల పట్టణంలోని శివాజీచౌక్‌లో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎంతో చేయూత నిస్తూ రుణమాఫీ ప్రకటించడం హర్షణీ యమని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ మధుకర్ రావు, వైస్ ఎంపీపీ, సా యి లు, పీఏసీఎస్ చైర్మన్ భీమ్‌రెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అనుమంతు రెడ్డి, పట్టణ అధ్యక్షులు మేకల రాజేష్, ప్రధాన కార్యదర్శి వెంక ట్ నరసింహులు, కౌన్సిలర్లు బాలేష్, మాస్టర్ శ్రీనివాస్, బందప్ప, రాష్ట్రం బాలరాజ్, సుభాష్, వెంకటయ్య, కుమ్మరి బిచ్చప్ప,అజీజ్, హనుమంతు, శంకరయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై హర్షం..

గట్టు : తెలంగాణ సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ చేయడంతో మండలంలోని ఆలూరు గ్రామ శివారులో పంట పొలాల్లో వరి నారు వేస్తున్న పొలంలో రైతు కూలీలతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. అలాగే గట్టు మండలం బల్గేర, మాచర్ల, గట్టు తదితర గ్రామాల్లో గట్టు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో రైతులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎంపీపీ విజయ్ కుమార్ ,ఆలూరు సర్పంచ్ మల్లమ్మ, ఎంపీటీసీ ఆనంద్ గౌడ్, మేస్త్రి తిమ్మప్ప, డీలర్ తిమ్మప్ప మహేష్ గౌడ్, ఆనందు, శివన్న, కుమ్మరి రాముడు, బుడ్డన్న, గోపి, కాశీం, బాలునాయక్, రైతులు, కూలీలు, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : రుణమాఫీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రకటించడంతో గురువారం రైతులు అల్లంపూర్ చౌరస్తా లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతు సంక్షేమ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని స్థానిక ఎమ్మెల్యే అబ్రహం కొనియా డారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ నియోజక వర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు,రైతు సమన్వయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.


నారాయణపేటటౌన్‌లో..


గట్టులో..


కోస్గిలో..

నులిపురుగుల నివారణకు చర్యలు చేపట్టాలి

- అడిషనల్ కలెక్టర్ అపూర్వ చవాన్

జోగులాంబ గద్వాల : ప్రతి ఒక్కరూ నులి పురుగు నివారణకు తగు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్ అన్నారు. గురువారం జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .ఎస్ .శశికళ, డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సిద్ధప్ప గద్వాలలోని నల్లకుంట వీధిలోని అంగన్వాడీ సెంటర్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో 1 –19 సంవత్సరాలలోపు పిల్లలు ,1,68, 425 ఉన్నారని వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని ఆదేశించారు.ఈ ఆల్బెండజోల్ మాత్రలు అన్ని అంగ న్వాడీ సెంటర్లు, ప్రభుత్వ, ప్రైవేటు స్కూ ల్స్, జూని యర్ కాలేజీలలో లోని విద్యార్థులకు, అంగ న్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా వేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. శశికళ మాట్లాడుతూ విద్యార్థులకు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉన్నట్లయితే, ఆ విద్యార్థులను అంగ న్వాడీ టీచర్లు , ఉపా ధ్యాయులు , ప్రత్యేకంగా గుర్తిం చి ఎంఒపి అప్ రౌండప్ రోజు లలో అనగా 4వ తేదీ నుంచి 10వ తేదీవరకు ఈ ఆల్బెండజోల్ మాత్రలను వేయాలన్నారు. డిప్యూ టీ డీఎంహెచ్వో డాక్టర్ సిద్ధప్ప మాట్లాడుతూ 1–2 సంవత్సరంలో పిల్లలకు 1/2 మాత్రను పొడి చేసి నీటిలో కలిపి పిల్లలకు తాగించాలని, అదేవిధంగా 2– 19 సంవత్సరంలో పిల్లలకు ఒక ఆల్బెండజోల్ మాత్ర ను చప్పరించి నమిలి మింగేటట్లు విద్యార్థులకు అవ గాహన కల్పించాలని అన్నారు. ప్రతిరోజు ప్రార్థన సమయంలో విద్యార్థులకు చేతుల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కలిగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో వార్డు కౌన్సిలర్ మహేశ్వరి, సీడీపీఓ హేమ లత ,డాక్టర్ మాధుర్య, అర్‌బీఎస్ కే ప్రోగ్రాం వైద్య సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కే. మధుసూదన్ రెడ్డి, టీ. వరలక్ష్మి పీపీ యూనిట్ వైద్య సిబ్బంది పార్వతమ్మ, స్వర్ణలత, సుజాత, అంగన్వాడీ టీచర్లు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ గద్వాలలో..

నులిపురుగులను నివారిద్దాం..

ఊట్కూర్ : నూలి పురుగులను నివారిద్దాం అని ఉట్కూరు ప్రాథమికఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హబీబ్ , సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం ఊట్కూర్‌లోని పాఠశా లలు, అంగన్వాడీ సెంటర్, కళాశాల రెసిడెన్షియల్ పాఠశా లలు, మండలంలోని నిడుగుర్తి గ్రామ ఎంపీ పీఎస్ పాఠశా లలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సంద ర్భంగా వైద్య శాఖ అధికారులు, సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రస్తుత వర్షాకా లంలో సాధారణంగా సంభవించే సీజనల్ వ్యాధు లతో పాటు నట్టల సంక్రమణపై పూర్తి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.విద్యార్థులు పాఠ శాలలో,ఇంటి పరిసరాల్లో మట్టిలో ఆడుకోవడం, అపరిశుభ్రమైన వస్తువులు ముట్టుకోవడం, భోజనం చేసే టప్పుడు చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుకొకపోవడం వంటి కారణాలతో ఈ నట్టాల వ్యాధులు సంభవిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హబీబ్ , ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్, మణిమాల ,నర్సింహులు, ఆరోగ్య కార్యకర్తలు సుజాత, కవిత , మంజుల, కళా శాల ప్రిన్సిపాల్ సునీత , ఆయా పాఠశాల ల ప్రధానో పాధ్యాయులు లక్ష్మారెడ్డి, సురేష్ ,ఉపాధ్యా యులు పద్మ సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్ ఆంజనేయులు, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు సబెం బేగం, మంజుల పాల్గొన్నారు.


గట్టులో..

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

గట్టు : మండల కేంద్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాలలో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ విజయకుమార్ హాజరై నులిపురుగు నివారణ మాత్రలు నమిలి విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరీష్ కుమార్, సీహెచ్ఓ హుస్సైన్, ఏఎన్ఎం పార్వతమ్మ , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఊట్కూర్‌లో..

నట్టల నివారణ మాత్రలు వేయాలి

- జిల్లా అధికారి ముసాయిదా బేగం



ఉండవల్లి : 18 సంవత్సరం లోపు పిల్లలందరికీ నట్టల నివారణ మాత్రలు వేయించాలని జోగులాంబ గద్వాల జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి ముసాయిదా బేగం అన్నారు. గురువారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థినులకు మాత్రలు వేశారు. పిల్లల ఆరోగ్యంగా ఉండేందుకు ఈ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రోగ్రాం అధికారి సునీత సమక్షంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో మానవపాడు ప్రతినిధి ఆరోగ్య కేంద్రం వైద్యులు రజియా బేగం ,హెల్త్ సూపర్‌వైజర్ చంద్రన్న, నారాయణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐటీఐలో చేరే వారికి అవకాశం : ప్రిన్సిపాల్

ఉండవల్లి : పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఐటీఐలో చేరేందుకు అవకాశవం కల్పించినట్లు ఉండవెల్లి మండల కేంద్రంలోని కృష్ణవేణి ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ దామోదర్ చౌదరి అన్నారు. ఎలక్ట్రిసిటీ, డీజిల్ మెకానిక్, సివిల్ ట్విట్టర్ వంటి కోర్సులు ఉన్నాయని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా సీటు పొందే అవకాశం ఉండదని తెలిపారు. తప్పిపోయిన వారు దరఖాస్తు చేసుకొని వారు కూడా కృష్ణవేణి ఐటిఐ కళాశాలను సంప్రదిస్తే తగు సలహాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పరంగా అందించే స్కాలర్షిప్‌తో పాటు పాఠ్యపుస్తకాలు, తదితర సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఆసక్తి కలిగిస విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పశువులకు టీకాలు వేయించాలి : పశువైద్యాధికారి

ఉండవల్లి : ఆవులు, గేదెలు అనారోగ్యాల బారిన పడకుండా పశు వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని పశువైద్యాధికారి శిరీష అన్నారు. పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. గురువారం మండలంలోని ఉండవెల్లి మారుమనగాల, బొంకూరు గ్రామాల్లోని పశువులకు మూడు రోజులపాటు క్యాంప్ ఏర్పాటు చేసి టీకాలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పశువైద్యాధికారి మాసం అన్న భాష, రైతు సోదరులు పాల్గొన్నారు.

కేసు నమోదు..

గట్టు : ఎక్లాస్పురం గ్రామానికి చెందిన కల్లు భీమేష్ గొర్లఖాన్దొడ్డి గ్రామంలో కొన్ని రోజుల కిందట మేనత్త వద్ద ఉంటూ సీడ్ ప్రత్తి చేసుకుంటున్నాడు. మంగళవారంరాత్రి గొర్లఖాన్దొడ్డి గ్రామానికి చెందిన కూర్వ శంకర్, బోయ మహేష్, రమేష్ తాగిన మైకంలో కట్టెలతో కొట్టగా రక్త గాయమైంది. దీంతో వారిపైకేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై నందికర్ తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

గట్టు : మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని ఎంఈఓ కొండారెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌ను ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా రాగి జావా వండే విధానాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, వంట ఏజెంట్లతో మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం వడ్డించాలని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఆయనతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబులేసు, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

నేటి కార్మిక గర్జనను జయప్రదం చేయండి : ఐఎఫ్‌టీయూ

ఊట్కూర్ : కార్మిక డిమాండ్ల సాధన కోసం శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద 12 గంటలకు నిర్వహించనున్న కార్మిక గర్జనకు అన్ని వర్గాల ఆ సంఘటిత కార్మికులు, కాంట్రాక్టు స్కీం వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, బీడీ కార్మికులు ఐక్యంగా తమ సమస్యల సాధన కోసం కార్మిక గర్జనకు తరలి రావాలని ఐఎఫ్ టీయూ జిల్లా కోశాధికారి రామాంజ నేయులు, ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం హెచ్‌బి 74 జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నప్ప కోరారు. గురువారం బిజ్వార్ శ్రామిక భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఏళ్ల తరబడి కార్మికులు సమస్యలపై ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం పరిష్కరించడం లేదని ,అందుకు కార్మిక వర్గం ఆందోళనకు కదలి రావాలని పిలుపునిచ్చారు. కార్మిక గర్జనలో అన్ని వర్గాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం నాయకులు సిద్ధు, రాజు , నరసింహ, పాతవల్లి సర్పంచ్ కృష్ణయ్య , ఈశ్వర్, బాలు , కృష్ణలు పాల్గొన్నారు.